క్లుప్తంగా

ఎంపీవోపై డీఆర్‌డీవో పీడీ ఆగ్రహం



ఎంపీవోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఆర్‌డీవో పీడీ

ఇబ్రహీంపట్నం: 'నేను వచ్చిన తర్వాత మీరు వస్తారా' అంటూ ఎంపీవో రామకృష్ణరాజుపై డీఆర్‌డీవో పీడీ రఘువరన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి బయటకు వచ్చిన తర్వాత ఎంపీవో రామకృష్ణరాజు రావడంతో ఇప్పుడు వచ్చారేంటి మీరు మీ విధులు మీరు సక్రమంగా నిర్వహించుకోవడం తెలవ్వదా..? మేం నౌకరీ చేస్తలేమా, ఇప్పటికే నీవు కలెక్టర్ దృష్టిలో ఉన్నావు, ఇలా అయితే కష్టం నీ ఉద్యోగం నీవు సక్కగా చేసుకో అంటు ఎంపీవోకు చెప్పి డీఆర్‌డీవో వెళ్లిపోయారు.

మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి



మెట్‌పల్లిరూరల్: మొక్కలు నాటడమే కాదు..వాటి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని డీఆర్డీవో రఘువరన్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌లో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చదనం పెంచే విధంగా ప్రభుత్వం వనమహోత్సవం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే రశీదులు ఇవ్వాలి



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఏవో భాస్కర్

కథలాపూర్: రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే ఫర్టిలైజర్ షాపు యజమానులు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. మండలంలోని గంభీర్‌పూర్, పోసానిపేట, దూలూర్, పోతారం, కథలాపూర్ గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల విక్రయాల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. నిల్వలను, రికార్డులను పరిశీలించారు. విత్తనాల విక్రయాల విషయంలో యజమానులు జాగ్రత్తలు పాటించాలన్నారు. స్టాక్, ధరల వివరాలను బోర్డుపై రాసి ఉంచాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి యోగితా, సీఈవోలు అరుణ్, విజయ్ ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



కార్యాలయ ఆవరణ పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పిచ్చి మొక్కలను తొలగించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. కార్యాలయంలో గదులలో అక్కడక్కడ లైట్లు లేకపోవడంతో వెంటనే ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లను పెట్టించాలని కార్యాలయం ఎదుట గేటును పెట్టించాలని సీనియర్ అసిస్టెంట్ లక్ష్మయ్యను ఆదేశించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కొమురయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

మేడిపల్లి: భీమారం మండలంలోని గోవిందారం గ్రామానికి చెందిన ఈరవేని మల్లేశం, బత్తుల రాజేశంకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు వారికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పుల్లూరి దేవయ్య, తోకల నర్సయ్య, ప్యాట నారాయణ, నల్లపు శేఖర్, తోట అనిల్, బింగి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ బల్దియాకు మహర్దశ

- స్పెషల్ ఫండ్ కింద రూ.15 కోట్లు మంజూరు
- అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- పూర్తి కానున్న పెండింగ్ పనులు



రాయికల్ పట్టణం

రాయికల్: నూతనంగా ఏర్పడిన రాయికల్ బల్దియాను మరింత అభివృద్ధి పరేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ కింద రూ.15 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులతో రాయికల్ బల్దియాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు తీరనున్నాయి. అంతేకాకుండా పట్టణంలో సీసీ రోడ్లు, బీటీరోడ్లు, కల్వర్టుల నిర్మాణం, జంక్షన్లు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనుండటంతో బల్దియా అభివృద్ధితో పాటు, మరింత సుందరీకరణ చేరనుంది.

చేపట్టబోయే పనులివే..

రాయికల్ బల్దియాలో స్పెషల్ ఫండ్ కింద ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేయగా సీసీరోడ్లు, బీటీరోడ్లు, కల్వర్టు, మురికికాలువల నిర్మాణం కోసం రూ.3.15 కోట్లు, పెద్ద మురికికాలువ నిర్మాణం కోసం రూ.5 కోట్లు, పార్క్, ఓపెన్ జిమ్, పార్క్ కోసం రూ.50 లక్షలు, మత్తడి వద్ద రిటర్నింగ్ వాల్ కోసం రూ.20 లక్షలు, శ్మశానవాటికల అభివృద్ధి కోసం రూ.50 లక్షలు, స్ట్రీట్ లైటింగ్ కోసం రూ.కోటి, సెంట్రల్ లైటింగ్, డివైడర్ల నిర్మాణం కోసం రూ.50 లక్షలతో పాటు మరిన్ని అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు పంపించారు. ఏదేమైనా రాయికల్ బల్దియాకు రూ.15 కోట్ల నిధులు మంజూరు కావడంతో రాయికల్ పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు జరుగనున్నాయి.

ప్రతిపాదనలు పంపించాం



రాయికల్ బల్దియాలో స్పెషల్ ఫండ్ కింద రూ.15 కోట్లు మంజూరయ్యాయి. పట్టణంలో ఏఏ పనులు చేపట్టాలో నిర్ణయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. దీంతో రాయికల్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయి.

– మనోహర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్

సీఎం సహకారంతో అభివృద్ధి చేస్తా



రాయికల్ బల్దియాకు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో స్పెషల్ ఫండ్ కింద రూ.15 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధుల ద్వారా రాయికల్ లాంటి చిన్న మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుంది.

– ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

వర్షాకాలం స్పెషల్ డ్రైవ్‌కు ప్రణాళిక

కోరుట్ల: వర్షాకాలంలో సమస్యల నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ ప్రారంభించనున్నట్లు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. దీనిలో భాగంగా పట్టణంలోని 33 వార్డులను రెండు వార్డులకు ఒక వార్డు ఆఫీసర్ చొప్పున ఇన్‌చార్జీలుగా నియమిస్తూ వారితో పాటు మున్సిపల్‌లోని ఒక్కో విభాగం అధికారికి కొన్ని జోన్ల బాధ్యతలు అప్పగిస్తామని ఆయన తెలిపారు. వర్షాకాలంలో వార్డుల్లో నీటి నిల్వ ఉండకుండా,ఖాళీ స్థలాల్లో చెత్త,పిచ్చిమొక్కలు పెరగకుండా చర్యలు చేపట్టడంతో పాటు దోమల నివారణకు అవసరమైన చర్యలు ఈ స్పెషల్‌డ్రైవ్‌లో చేపడుతామన్నారు. అధికారులు ప్రతిరోజు వార్డుల్లో పర్యటించి వెంటనే సమస్యలు పరిష్కరించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగిస్తామని, ఆఫీసర్లకు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

డాక్టర్స్ డే వేడుకలు



కథలాపూర్ పీహెచ్‌సీలో వైద్యులకు సన్మానం

జగిత్యాల/కోరుట్లటౌన్/రాయికల్/మల్లాపూర్/కథలాపూర్/సారంగాపూర్/ధర్మపురి: డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల వైద్యులు కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైద్యులు దేవుళ్లతో సమానమన్నారు. వైద్యులను పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీజగన్నాథస్వామి రథోత్సవం



సారంగాపూర్: మండలంలోని రేచపల్లి గ్రామ శివారుల్లోని శ్రీ భూదేవి, నీలాదేవి సమేత శ్రీ జగన్నాథస్వామి రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా సాగింది. శ్రీ జగన్నాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉత్సవాల ముగింపులో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమానికి రేచపల్లితో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవాయిద్యాలు,మహిళల కోలాటాల మధ్య భక్తులు రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందునా విద్యార్థులకు జనరల్ పరీక్షలతో పాటు ఎత్తు, బరువులను పరీక్షించారు. అవసరం ఉన్న విద్యార్థులకు రక్త పరీక్షలను చేశారు. విద్యార్థులు శుభ్రంగా చేతులు కడుక్కొని భోజనం చేయాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మౌనిక, పవన్, ఎఎన్‌ఎమ్ సోని, ఫార్మసిస్ట్ మాధవి, హెచ్‌ఎం రాజన్న పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలి

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుఅన్నారు. మంగళవారం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్, ముత్యంపేట గ్రామాలలో కాంగ్రెస్ మండలశాఖ అధ్వర్యంలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' నినాదంతో పలు కాలనీల్లో కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాదయాత్ర చేపట్టారు. కార్యకర్తల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ తక్కల్ల నరేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ డిస్ట్రిక్ దశాబ్ది ఉత్సవాలు

మెట్‌పల్లి: పట్టణంలో లయన్స్ డిస్ట్రిక్ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పేదలకు అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ఇతర సామగ్రి అందించారు. చావిడి వద్ద ఉన్న పోస్టాఫీసులో నిర్వహించిన పోస్టల్ వర్కర్ డే ఉత్సవాల్లో పాల్గొని సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాస్‌రావు, జైపాల్‌రెడ్డి, వేముల చంద్రశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పే అండ్ ప్లే పద్ధతిలో బ్యాడ్మింటన్ క్రీడలు

జగిత్యాలటౌన్: పే అండ్ ప్లే పథకం కింద బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డా కోరుకంటి రవికుమార్ మంగళవారం తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలతో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల, జగిత్యాల ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ క్రీడను పే అండ్ ప్లే పద్ధతిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

పెగడపల్లి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కార్యదర్శి జిల్లెల మురళి అన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు గంగరాం, శ్రీనివాస్, సతీశ్, కిషన్, లక్ష్మన్, కాంత, మహేందర్, గంగన్న, నర్సయ్య, అంజయ్య పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

జగిత్యాల: రక్తదానం గొప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నర్సారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సత్యనారాయణ అనే వృద్ధునికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో నర్సారెడ్డి రక్తం ఇచ్చి ఆదుకున్నారు.

రక్తదానం చేసిన యువకులు

మేడిపల్లి: మండలంలోని కల్వకోట గ్రామానికి చెందిన మురళి అనే వ్యక్తి జగిత్యాలలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా రక్తం అవసరం కాగా, లింగంపల్లి భరత్, చిరుత ప్రశాంత్ లు జగిత్యాల వెళ్లి రక్తదానం చేశారు.

విద్యుత్ ఎస్ఈని కలిసిన కార్మిక నాయకులు

జగిత్యాల అగ్రికల్చర్: జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనంను టీఆర్‌వీకేఎస్ విద్యుత్ కార్మిక సంఘం నాయకులు మంగళవారం కలిసి, తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యలపై అవగాహన ఉందని, సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఎస్ఈ చెప్పారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు వేణు, రాజవీరు, సతీశ్, మధు, దేవరాజు, శ్రీధర్, సతీష్, చంద్రశేఖర్, సంధ్య, లావణ్యలు పాల్గొన్నారు.

డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలి

జగిత్యాలటౌన్: సమగ్ర కుటుంబ సర్వే 2024లో పాల్గొన్న జిల్లాలోని ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. ఈమేరకు మంగళవారం జగిత్యాల కలెక్టరేట్ ఏవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఏవో హకీం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రావు ఉన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న పూడూర్ గ్రామస్తులు

కొడిమ్యాల: మండలంలోని పూడూరు గ్రామస్తుల కోరిక మేరకు వేములవాడ – జగిత్యాల వయా పూడూరు బస్సును మంగళవారం ప్రారంభించారు. బస్సు పునరుద్ధరణకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పూడూరు సింగిల విండో చైర్మన్ రవీందర్ రెడ్డి, కొడిమ్యాల ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, కొడిమ్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

రాయికల్: పట్టణంలోని కేశవనగర్‌లోని పోచమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పుణ్యాహవచనం, యాగం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో

విద్యుదాఘాతంతో గేదె మృతి

కోరుట్ల రూరల్: మండలంలోని మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన చొప్పరి లక్ష్మీనారాయణ అనే రైతుకు చెందిన గేదె విద్యుత్ షాక్‌తో మంగళవారం మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తున్న అధికారులు

రాయికల్: మండలంలోని రాజనగర్ గ్రామంలో మంగళవారం ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. జూన్ 30న మరమ్మతులకు నోచుకోని ట్రాన్స్‌ఫార్మర్ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ట్రాన్స్‌కో ఏఈ తుమ్మల నవీన్ స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయించి బిగించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు, గ్రామస్తులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి స్పందన



మేడిపల్లి: గ్రామాలోని ప్రధాన కూడళ్లలో గత ప్రభుత్వం లక్షలు వెచ్చించి హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసింది. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేశారు. కానీ వాటి నిర్వహణ లోపంతో చాలా గ్రామాల్లో లైట్లు నిరుపయోగంగా మారాయి. కేవలం ఎల్ఈడీ బల్బులు బిగిస్తే సరిపోయే వాటిని కూడా బల్బులు బిగించకుండా వదిలేశారు. దీంతో హైమాస్ లైట్లు తుప్పు పట్టి పాడైపోతున్నాయి. హైమాస్ట్ లైట్లు వాడకం ద్వారా కొన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీలకు విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయనే అపోహలు ఉన్నాయి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నీరజ, ఎంపీవో, మేడిపల్లి సెల్ నంబర్: 9491320364

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత



డ్రైనేజీ లో సిల్ట్ తొలగిస్తున్న జేసీబీ

జగిత్యాల: పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రధాన డ్రైయినేజీ అయిన గంజ్ నాలాలోని సిల్ట్‌ను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, డ్రైయినేజీల్లో చెత్తాచెదారం వేయవద్దన్నారు. ఆమె వెంట శానిటరి ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

మొక్కలు నాటిన ఆలయ సిబ్బంది

ధర్మపురి: వనమహోత్సవంలో భాగంగా మంగళవారం ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఉద్యోగులు మొక్కలు నాటారు. గోదావరి తీరంలో గల టీటీడీ ధర్మశాలలో సుమారు వంద వివిధ రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్,ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రవీందర్,సూపరింటెండెంట్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



మొక్కలు నాటుతున్న అధికారులు

జగిత్యాలరూరల్: పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని జగిత్యాల తహసీల్దార్ రాంమోహన్ అన్నారు. మంగళవారం జగిత్యాల అర్బన్ మండలం మోతెలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపీవో వాసవి, ఏపీవో దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మంగళవారం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. విండో చైర్మన్ నర్సింహ్మారెడ్డి, సీఈవో శివ, పాలకవర్గ సభ్యులు రాంచందర్‌రెడ్డి, ఇబ్రహీం, శేఖర్‌రెడ్డి, శాంతమ్మ, మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని డీఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి రఘువరన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళ సంఘాల సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు

లక్ష్యాన్ని మించి మొక్కలు నాటాలి

పెగడపల్లి: మండలంలో లక్ష్యాన్ని మించి మొక్కలు నాటాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఆరవెల్లి వెల్లే ఆర్అండ్‌బీ రహదారికి ఇరువైపుల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల గ్రీన్ చాలెంజ్

మేడిపల్లి: గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా మండలంలోని పోరమల్లలో బీజేపీ మండల అధ్యక్షుడు చిట్యాల సురేశ్ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కనీసం పది మొక్కలు నాటాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులకు గ్రీన్ చాలెంజ్ విసిరారు. పార్టీలకతీతంగా ఇందులో పాల్గొనాలని కోరారు. అనంతరం కట్లకుంట–తొంబరావుపేట, అడ్డరోడ్డు నుంచి పోరుమల్ల రోడ్లని పరిశీలించారు. కార్యక్రమంలో కరీంనగర్ కన్వీనర్ క్యాతం దశరదరెడ్డి, నాయకులు ఎస్.ఎన్ రెడ్డి, తాటి తిరుపతి రెడ్డి, మ్యాకల రాజు, గోస్కి మధు, హనుమండ్లు యదవ్, టీవి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరు

కథలాపూర్: మండలంలోని సిరికొండలో రెండు ఆలయాల పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రూ.1 కోటి నిధులు మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు ఎం.డీ హఫీజ్, మ్యాదరవేని రాజు, దూలూర్ శ్రీధర్ మంగళవారం తెలిపారు. రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ. 50 లక్షలు, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి రూ. 50 లక్షలు మంజూరు చేయించారన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయానికి నిధులు

మేడిపల్లి: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణం, మరమ్మతుల కోసం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ.45 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విప్ ఆది శ్రీనివాస్‌కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

సారంగాపూర్: ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, సమాజ నిర్మాణంలో వీరి పాత్ర అత్యంత కీలకమని పీఆర్‌టీయూ (టీఎస్) జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం మానేరు శంకరయ్య పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ(టీఎస్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్ ప్రసాద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

3న రాయికల్‌లో జగన్నాథ రథయాత్ర

రాయికల్: పట్టణంలో ఈనెల 3న జగన్నాథ రథయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ నిర్వాహకులు రమేశ్ మంగళవారం తెలిపారు. భక్తులు రథయాత్రలో అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.